# లాజిక్కా? ఎకనమిక్కు

## శ్రీవంతి సంగీతారెడ్డి

బోర్లాపడుకుని వారపత్రిక చదువుతూన్న నెహ్రూ ఒక్క ఉదుటున లేచి "హాయ్" అని అరిచాడు. ఆ అరుపుకి అదే గదిలో వేరేపక్క మీదా వున్న రాజు, రమణ చదువుతున్న పుస్తకాల్లోంచి తలెత్తి స్నేహితుడివైపు చూశారు. రమణ 'ప్రోనో' పుస్తకం బొమ్మలు చూస్తున్నాడు రాజు క్లాసు పుస్తకం చదువుతూ మ్యూజిక్ వింటున్నాడు

నెహ్రూ పక్కమీద లేచి కూర్చొని. "ఒరేయ్! ఈ అడ్వర్టయిజ్‌మెంట్ చూడండ్రా" అన్నాడు.

"ఏమిటి?"

"ఒక పుస్తక ప్రచురణ సంస్థ పోటీ ప్రకటించింది. మూడువేల రూపాయల బహుమతి"

"ఇలాంటి బహుమతులు సర్వసామాన్యమేగా! ఇందులో చిత్రమేముందిరా!" అని రమణ అడిగాడు

"మిగతా ప్రకటనలకి దీనికి తేడా వుంది మిగతా పోటీల్లో అయితే ఫారం పూర్తిచేసి ఫలాన వసువంటే తనకెందుకు ఇష్టమో... ... ఖాళీ పూర్తిచేసి పంపాలి అంటే ఒకవేళ మనం పోటీలో అంతా సరీగ్గా ఆన్సరు చేసి పంపినా చివరి వాక్యాన్ని బట్టే బహుమతి తప్పిపోతూ వుంటుంది అంకాసిడరు కారు రిఫిజిరేటరూ ఇలానే క్ొద్దలో తప్పిపోతూ వుంటాయి. కానీ ఈ పోటీ అలా లేదు"

రాజుకి ఉత్సాహం వచ్చి, "అసలేం పోటీరా అది?" అని అడిగాడు

"లిటరరీ జాక్‌పాట్ అట!"

"అంటే?"

"ఈ ప్రచురణ సంస్థ ఒక కొత్త పుస్తకాన్ని రిలీజ్ చేసింది అందులో ఆరు కథలున్నాయి అవి చదివి, వరుస క్రమంలో మనకు నచ్చిన కథల పేర్లు వ్రాయాలి వాళ్ళదగ్గిర సీల్డ్ కవర్‌లో వున్న వరుసకీ మనం పంపినదానికీ సరీగ్గ సరిపోతే. మూడువేల రూపాయల విలువగల పుస్తకాలు పంపుతారట!"

"అవును ఆరు కథల పుస్తకం పేరు నవమాలిక...అట!"

రమణకి నవలల పిచ్చి ఎక్కువ. ఆ పేరు చెప్పగానే, "ఓ...అదా! నా దగ్గిరుంది' అంటూ రాక్‌లోంచి పుస్తకాన్ని బైటకి తీసేడు

కానీ నెహ్రూ ఆ పుస్తకంపట్లకన్నా. ప్రకటన పట్లే ఎక్కువ ఆసక్తి చూపించాడు. దాన్నే దీక్షగా చూడసాగేడు.

నెహ్రూ లెఖ్ఖల్లో దిట్ట. రమణ లాజిక్కులో గ్రాడ్యుయేషన్ చేస్తున్నాడు రాజుకి ఎకనమిక్సు బాగా తెలుసు ముగ్గురూ ఒకే విషయం గురించి ఆలోచిస్తున్నారు.

చాలా సులభంగా కనిపిస్తున్న పోటీ అది! తమ తెలివితేటలు ఏ మాత్రం ఉపయోగించినా ఈ పోటీలో బహుమతి గెలవవచ్చునని మనసు చెబుతూంది.

"పోటీ షరతులు ఏమిటి?" రమణ అడిగాడు.

"వాళ్ళు అనుకున్నదానికి సరీగ్గా కరెక్ట్ కూపన్ వస్తే దానికి మూడువేలు బహుమతి ఒకవేళ అంతకన్నా ఎక్కువ వస్తే, పదిహేనుమందిని సెలెక్ట్‌చేసి ఒక్కొక్కరికీ 200 రూపాయల విలువచేసే పుస్తకాలు పంపుతారట!

"ఒక్కటీ కరెక్టు రాకపోతే?"

"మొదటి అయిదువరకూ కరెక్టుగా వ్రాసిన వాళ్ళకి ఆ బహుమతి ఇస్తారట!"

"గుడ్" అన్నాడు నెహ్రూ అతడేదో డీప్‌గా ఆలోచిస్తున్నాడని స్నేహితులు మౌనం వహించారు ఆ నిశ్శబ్దాన్ని రమణ బ్రేక్ చేశాడు

"ఉన్నవి ఆరు కథలు వాటిని ఇటు తిప్పి-అటు తిప్పి వరుస క్రమంలో మనకి-జడ్జీలకి నచ్చిన విధంగా అమర్చాలి మనకి తప్పకుండా బహుమతి రావాలంటే ఎన్ని ఎంట్రీలు పంపాలి?" అన్నాడు రమణ లాజిక్ ఆలోచిస్తూ

నెహ్రూ లెఖ్ఖల మెదడు వెంటనే జవాబు చెప్పింది— "720 ఎంట్రీలు"

"ఎలా?" అడిగాడు రాజు.

"6 × 5 × 4 × 3 × 2 × 1" అన్నాడు నెహ్రూ

"అవును అన్ని ఎంట్రీలు పంపితే, జడ్జీలు ఏ విధంగా సీల్ చేసినా మన ఎంట్రీ ఒకటుంటుంది" అన్నాడు లాజికల్‌గా.

"కానీ పోస్టలు కవరు యాభై పైసలు అంటే మనకి మూడొందల అరవై రూపాయల ఖర్చు అవుతుంది ఒకవేళ మనలాటి విజేతలు పదిహేను మంది వుంటే మనకొచ్చేది రెండొందలరూపాయలే! అప్పుడు 160 నష్టం మనకి" అన్నాడు ఎకనమిక్సు ఆలోచిస్తూ రాజు.

"లాటరీలో మన పేరు లేకపోతే మొత్తం 360 రూపాయలూ గోవిందా"

"జడ్జీలు ఆలోచించిన క్రమంలో సరీగ్గా వ్రాసి పంపగలిగేవాడు కనీసం ఒక్కడైనా వుంటాడని నేను అనుకోను, 720 : 1 ఛాన్సు (నిష్పత్తి) కాబట్టి"

"అప్పుడు మొదటి అయిదు ఎంట్రీలూ కరెక్టుగా కనీసం వ్రాసినవారికి బహుమతి ఇస్తారట!"

"మనం పంపే 720 ఎంట్రీల్లోనూ అలా ఒక తప్పుతో వున్న ఎంట్రీలు ఎన్నుంటాయి?"

"మొదటి నాలుగు కథల్ని సరీగ్గా పట్టుకోగలిగి, చివరి రెండూ తారుమారు అయినా పర్లేదు అనుకొంటే, అది 'ఒక తప్పు' క్రింద లెఖ్ఖ.

**వీళ్ళు మొత్తం పదివేల కాపీలు వేస్తారు సాధారణంగా. అందులో ఆఖరి తేదీ 15-8-83 కాబట్టి దాదాపు మూడు వేల కాపీలు అమ్ముడుపోతాయి ఈలోపులో. పుస్తకం కొన్న ప్రతివాళ్ళూ తమ అదృష్టం పరీక్షించుకొంటారు.**

అలాంటివి రెండు ఎంట్రీలుంటాయి మనవి. 1-2-3-4-5-6కానీ, 1-2-3-4-6-5కానీ !!! అయితే ఈ పరిస్థితి రాదు ఎందుకంటే మనం పంపే 720 ఎంట్రీల్లో తప్పనిసరిగా మన కరెక్ట్ ఎంట్రీ ఒకటుంటుంది"

"ఈ పోటీకి దాదాపు ఎన్ని ఎంట్రీలు వస్తాయనుకుంటున్నావు నువ్వు ?"

రాజు పుస్తకంవైపు పరిశీలనగా చూసేడు. "పీక్కు మొత్తం పదివేల కాపీలు వేస్తారు సాధారణంగా. అందులో ఆఖరి తేదీ 15-8-83 కాబట్టి దాదాపు మూడువేల కాపీలు అమ్ముడుపోతాయి ఈ లోపులో! పుస్తకం కొన్న ప్రతివాళ్ళూ తమ అదృష్టం పరీక్షించుకొంటారు కాబట్టి అన్ని ఎంట్రీలూ రావొచ్చు"

"మూడువేల ఎంట్రీలలో మనవి 720 వుంటాయి."

"అంటే మనం 720 పుస్తకాలుకొంటామా?" కెవ్వున అరిచినంత పనిచేస్తూ అడిగేడు ఎకనమిక్సు రాజు

"ఏం ?"

"పుస్తకంలో వున్న ఎంట్రీనే పంపాలట" నైహూ నవ్వేడు "మనం పంపం సరిగ్గా అలాంటి ఎంట్రీఫారాన్ని ప్రింటుచేయిస్తాం ?"


"మైగాడ్"

"అవును. దానికెంత ఖర్చు అవుతుంది ? చూసి చెప్పు"

రాజు నవమాలిక పుస్తకంలోంచి ఎంట్రీ ఫారం బైటకితీసి. దాని వైపే తదేకంగాచూసి. మనసులోనే లెక్కకట్టి, "యాభై రూపాయలు అవుతుంది" అన్నాడు

"గుడ్ అప్పుడు ఏమవుతుంది ? మామూలు పాఠకులు పంపే 3000 ఎంట్రీలూ. మనంపంపే 720 ఎంట్రీలూ మొత్తం 3720 ఎంట్రీలు చేరుతుంటాయి ఇందులో కరెక్టుగా వ్రాసేవాళ్ళు ఎంతమంది వుండవచ్చు ?"

"ప్రతి 720 ఎంట్రీలకి ఒక ఎంట్రీకరెక్టుగా వుంటుందనుకుంటే ప్రోబబులిటీ ప్రకారం 5 ఎంట్రీలు కరెక్టువి రావొచ్చు"



"పోనీ అయిదు కాకపోతే ఏడు వేసుకో అప్పుడు బహుమతి మొత్తం ఒక్కొక్కరికీ ఎంత వస్తుంది ?"

"దాదాపు 420 రూపాయలు"

మన మొత్తం ఖర్చు ఎంత ?"

"పోస్టల్ కవరు యాభై పైసలు ఆ ఖర్చు (720 × 55 పైసలు) మూడొందల తొంభైఆరు రూపాయలు. కూపను ప్రింటింగు ఖర్చు యాభై రూపాయలు మొత్తం దాదాపు నాలుగొందల యాభై రూపాయలు ఖర్చు".

"అంటే నష్టం ముప్పై రూపాయలన్న మాట ఈ ఆలోచన అంతా వేస్టు" అని తేల్చేసేడురాజు

ముగ్గురూ మళ్లీ ఆలోచనలోపడ్డారు నైహూ తిరిగి పోటీ నిబంధనల్ని చదువుతూ, "తెలిసింది" అని అరిచాడు

"ఏమిటి" అన్నారిద్దరూ

"ఇదిగో ఇది చూడండి." అంటూ చూపించాడు"

....ఉదాహరణకి మీకు అన్నిటి కన్నా ఎక్కువ నచ్చిన కథ "ట్రూత్ టెల్లర్" అయితే దాని పేరు ఒకటవ గదిలో వేయండి" అనివుంది సాధారణంగా

ఇటువంటి పోటీల్లో మొదటి "క్లూ" వాళ్ళే ఇస్తూ వుంటారు కాబట్టి మొట్టమొదటి గది పూర్తి చేసి వదిలి వాళ్ళని వదిలివేయవచ్చు అటువంటి పక్షంలో ఎన్ని ఎంట్రీలు పంపాలి రాజూ ?"

"5 × 4 × 3 × 2 × 1 అంటే 120 ఎంట్రీలు దీనికయ్యే ఖర్చు దాదాపు నూటఇరవై అయిదు రూపాయలు"

"ఈలెక్కన మనకి మూడొందల ఎటువంటి పరిస్థితుల్లోనూ లాభం..."

"గుడ్! మరింకెందుకూ ఆలస్యం ?"

* * *

సరీగ్గా నాల్గురోజుల తరువాత 120 ఎంట్రీలనూ వేర్వేరు పేర్లతో పోస్టు చేసారు ఇంక జరిగిన నెలరోజులకి వాళ్ళకి పోస్టులో వేర్వేరు పేర్ల మీద 50 పోస్టు కార్డులు వచ్చినయ్ అన్నిటిలోనూ ఒకే మాటరు వుంది

"ఆర్యా,

మీ ఎంట్రీఫారం అందింది. మీరు అన్ని కరెక్టుగానే వ్రాసేరు కానీ, ట్రూత్ టెల్లర్ని మాత్రం మొదటికథగా తప్పుగా పేర్కొన్నారు అయినా ఈ మాత్రం కరెక్టుగా మిగతా కథల్ని ...హిం చినవారు ఎవరూ లేకపోవటంతో మీలాంటివాళ్ళని 50 మందిని ఎంపికచేసి 60 రూపాయల విలువ గల పుస్తకాలు మూడు పంపుతున్నాం. (మొత్తం

మూడువేల రూపాయల్నీ ఇలా పంపాము) స్వీక రించగలరు మీకు మా అభినందనలు -ప్రచురణ కర్తలు'

ముగ్గురూ ఎగిరి గంతేసేరు

"మొత్తం యాభై ఎంట్రీలు మనవేరోయ్"

"అంటే మూడువేల బహుమతీ మనకే వచ్చిందన్నమాట కంగ్రాట్స్"

"కంగ్రాట్స్" అని ఒకర్నొకరు అభినందించుకుని రాబోయే పుస్తకాల కోసం ఎదురు చూడ సాగేరు. రమణ అయితే, అన్ని పుస్తకాల్నీ పెట్టుకోవటం కోసం రాక్ ఎలా చేయించాలా అని ఆలోచించసాగేడు.

పోస్టులో నాలుగురోజుల తరువాత ప్రాంప్టుగా పార్సెల్స్ వచ్చినయ్. వాటిని ఆత్రంగా విప్పుతూ రాజు అన్నాడు. "ఈ ప్రచురణకర్తల నిజాయితీని మెచ్చుకోవాలా. ఎక్కడా మోసంలేకుండా కరెక్టుగా పుస్తకాల పంపేరు అందరికీ"

"ఏడిసావ్! వీళ్ళకి ఏమాత్రం తెలివితేటలున్నా అన్ని ఎంట్రీలూ ఒకే వూరి నుంచి వచ్చినవన్న విషయాన్ని గ్రహించి వుండేవారు. ఇప్పుడేమో ఈయాభై మందీ వేర్వేరు అనుకుంటున్నారు"

ఆ జోక్‌కి మిగతా ఇద్దరూ పగలబడినవ్వారు. ఇంతలో ముగ్గురూ పార్సిల్స్‌లోంచి పుస్తకాలు బైటకి తీసారు. నవ్వు కాస్త తగ్గింది. మొహమొహాలు చూసుకున్నారు గబగబా మిగతా పార్సిల్స్ కూడా ఆత్రంగా చింపేరు వాళ్ళ మొహాలు వాడిపోయినయి.

యాభై మందీ వేర్వేరు అనుకున్న పబ్లిషర్సు అందరికీ ఒకేసెట్టు మూడు పుస్తకాలు పంపించారు. అన్ని పార్సెల్సులోనూ అవే వున్నాయి

చివరికి మిగిలేది- ఆశకి పోతే- అతడికంటే మనుడు.



## మంచిరోజులు

దిగులుగా కూర్చున్నాడు దివాకర్.

"బాధ పడకండి, మనకి మంచిరోజులొస్తాయి..." అంది ధనలక్ష్మి

"ఎలా వస్తాయ్! మనకి పెళ్ళయిపోయిందిగా..." అన్నాడు దివాకర్

-పి. బ్రహ్మాజీ చింకలూరిపేట

పోటీ (భార్య-భర్త)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు।

(యండమూరి వీరేంద్రనాథ్ కథల పుస్తకం నవమాలిక'పై ప్రచురణకర్తలు ప్రకటించిన 8000/- రూపాయల జాక్‌పాట్ పోటీ ప్రకటన చూసాక కలిగిన ఆలోచనే ఈ కథకి థీమ్. అంతేకానీ ఎవరినీ నొప్పించాలని వ్రాసింది కాదు -రచయిత్రి✻


# రూ॥ 3000 లు

## బహుమతి గెలవండి!

తెలుగులో మొట్టమొదటి లిటరరీ జాక్‌పాట్ పోటీ

యండమూరి వీరేంద్రనాథ్ కొత్త నవల

## "నవమాలిక" (జూన్ 20 విడుదల)

ఇందులో ఆరు కథలున్నాయి, చదివి మీకు నచ్చిన వరుస క్రమంలో (నవలతోపాటు ఇచ్చే) కూపను మీద వ్రాసి పంపండి. మీ ఎంపిక మా ఎన్నికతో సరిపోతే బహుమతి మీకే.

మిగతా వివరాలకు నవలలో వున్న కూపన్ చూడండి.

నవభారత్ బుక్ హౌస్, కారల్ మార్క్స్ రోడ, విజయవాడ-2